Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 307 | హైదరాబాద్ | మంగళవారం | 23 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






# బరితెగించిన రియల్ మాఫియా....

2లో


- కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు...
- ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే అక్రమాలు.....
- రెండుసార్లు కూల్చి వేతలు జరిపినా.. మారని వక్ర బుద్ధి..
- తిరిగి యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు...
- కోట్లు కొల్లగొడుతున్న రియల్ మాఫియా...
- మున్సిపల్ పాలకవర్గం ఉన్నట్లా ? లేనట్టా... ?
- అక్రమార్కులకు అండగా నిలుస్తోన్న కమీషనర్ ...
- కోట్లు కూడబెట్టిన కమీషనర్ జ్యోతిరెడ్డి ....
- కన్జర్వేషన్ జోన్‌లో అనుమతులు జారీ చేసిన ప్లానింగ్ ఆఫీసర్ .....
- కలెక్టర్ స్పందిస్తేనే .. అక్రమాలు పటా పంచల్....

కన్జర్వేషన్ జోన్‌లో సాగిస్తున్న అక్రమ నిర్మాణాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు మద్దతు తెలుపుతున్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కన్నుసన్నల్లో జరుగుతున్న అక్రమ దందాలను మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, హెచ్ఎండిఏ ప్లానింగ్ ఆపీసర్ యాదగిరిరావులు తమ భుజస్కంధాలపై వేసుకుని అక్రమ నిర్మాణాలను సక్రమంగా మార్చేందుకు కీలక పాత్ర పోషిస్తున్నారనీ బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమీన్ పూర్ గ్రామశివారులోని నవ్యలేవుట్ సమీపంలోనే 'గార్నిత హోమ్స్' పేరుతో సాగిస్తున్న అక్రమ దందాపై 'తెలంగాణవీణ, జీఎస్9 టీవీ' అందిస్తోన్న ప్రత్యేక కథనం...



## నేడు అసెంబ్లీకి కేసీఆర్..?

**తెలంగాణవీణ/హైదరాబాద్, జులై 22 :** లోక్సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవనున్నారు. మంగళవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ శాసనస భపక్ష సమావేశం జరగనుంది.ఈ సమావేశానికి కేసీఆర్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశానికి ముందు మంగళవారం ఉదయం నుంచి ప్రారంభమవనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో కేసీఆర్ తొలిసారిగా హాజరయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది.



# దిల్లీలో బిజీబిజీగా సీఎం రేవంత్

- కాంగ్రెస్ నేతలు ఖర్గే, ప్రియాంకలతో భేటీకేబినెట్ విస్తరణ, వరంగల్ సభతో సహా రాష్ట్ర రాజకీయాలపై చర్చ

**తెలంగాణవీణ/దిల్లీ,జూలై 22:** సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడిపారు.కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీని కలిశారు. ఆ తరవాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనూ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపదాస్ మున్షీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రియాంక, ఖర్గేలతో సమావేశం అయ్యారు. నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి నేతలు చర్చించినట్లు తెలుస్తుంది. అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటి అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ అంశాలను వివరించడంతోపాటు.. రైతు రుణమాఫీ, రాష్ట్ర బడ్జెట్ సెషన్‌లో ఉండబోయే కీలక అంశాలను వివరించే చాన్స్ ఉంది. అలాగే ఈ నెలాఖరులో వరంగల్‌లో రైతు కృతజ్ఞత సభను నిర్వహించే అంశాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినందున..దిల్లీ పర్యటనలో రాహుల్‌ను కలిసి ఆహ్వానించనున్నట్లు తెలిసింది.అగ్రనేతలతో భేటీకి ముందు పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పీసీసీ కొత్త చీఫ్ నియామకం, కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపై చర్చించనున్నారు. దిల్లీ పర్యటనలో పొలిటికల్ అంశాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ అయ్యారు.

# నేడు కేంద్ర బడ్జెట్

- వరుసగా ఏడోసారి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలమొదటి సారిగా సంకీర్ణ మద్దతుతో మోదీ ప్రభుత్వం బడ్జెట్





**తెలంగాణవీణ/దిల్లీ,జూలై 22:**నేడు పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25కు సంబంధించి పూర్తి స్థా యి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనుంది.ఎన్నికలకు ముందు మోదీ ప్రభు త్వం వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన విషయం తెలిసిం దే. ఏటా అంకెల గారడీతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం, మొక్కు బడిగా ప్రసంగం చేయడం షరా మామూలే. గత పదేళ్లలో ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న వారికి ఏ రకంగానూ బడ్జెట్‌లో ఊరడి రపు కలగలేదు. మంగళవారం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌పై దేశ ప్రజల్లో సహజంగానే ఆసక్తి కలుగు తుంది. గత పదేళ్లకు భిన్నంగా బడ్జెట్ ఉంటుందా అన్న ఆసక్తి, ఉత్కంఠ కూడా కలుగుతుంది. దానికి కారణం గత పదేళ్లుగా బిజెపి ఏ పార్టీ మద్దతు లేకుండా ఏర్పాటు చేయగలిగే స్థితిలో ఉండడంతో సహజంగానే తాము కోరుకున్నట్లుగానే బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. అయితే తొలిసారి మిత్ర పక్షాల మద్ధతుతో సంకీర్ణంలోకి అడుగుపెట్టిన మోదీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న తొలి బడ్జెట్ కావ డంతో విపక్షాలతో సహా, అన్ని తరగతుల ప్రజలు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టే బడ్జెట్‌పై సర్వత్రా చర్చ సాగు తుంది.ఇక దేశ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మ లా సీతారామన్ ఏడోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధ మయ్యారు. ఇక సోమవారం ఆమె పార్లమెంటులో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. కాగా నిర్మలా సీతారామన్ పేరిట వరుసగా ఏడు బడ్జెట్‌లు సమర్పించిన రికార్డు నమోదు కానుంది. ఇప్పటి వరకు ఈ రికార్డు మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు నిర్మలా సీతారామన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



# నూతన చట్టాలపై మీ వైఖరి చెప్పాల్సిందే.. సర్కార్‌కు కేటీఆర్ లేఖ



**తెలంగాణవీణ/హైదరాబాద్, జూలై 22 :** దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాల పైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయన్నారు.నూతన చట్టాల్లో పేర్కొన్న అనేక సెక్షన్ల వల్ల రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. నూతన చట్టాలపైన విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీటిపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలకు దశాబ్దాలుగా కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న తెలంగాణ గడ్డపైన నిరంకుశ నియంతృత్వ నూతన క్రిమినల్ చట్టాలను ఇక్కడ యధాతథంగా అమలు చేయడమే రాష్ట్ర సర్కారు లక్ష్యమా.. లేక తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా సవరణలు తీసుకొస్తారా అనే విషయాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టం చేయాలన్నారు.ఇప్పటికైనా రేవంత్ సర్కారు వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నూతన చట్టాల్లో ఉన్న నియంతృత్వ పూరిత సెక్షన్లను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి వెంటనే లేఖ రాయాలన్నారు. దీంతో పాటు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రం తరపున ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిరంకుశ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా పరిగణిస్తారని గుర్తుంచుకోవాలని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## స్మిత సబర్వాల్ వ్యాఖ్యలపై బాలలత స్ట్రాంగ్ కౌంటర్

**తెలంగాణవీణ/హైదరాబాద్, జూలై 22 :** సివిల్స్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారణి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారాయి.స్మిత వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా తప్పుబడుతున్నారు. తాజాగా... ప్రముఖ మోటివేటర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత స్పందిస్తూ స్మితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగవైకల్యం ఉన్నవారి గురించి మాట్లాడటానికి స్మిత సబర్వాల్‌కు ఉన్న అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మిత సబర్వాల్ ఎంతకాలం పనిచేశారని నిలదీశారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మిత సబర్వాల్ మాటలు మరింత కుంగదీశాయన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మొదట అపాయింట్‌మెంట్ వికలాంగురాలికి ఇచ్చారని గుర్తు చేశారు. స్మిత తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారా? లేక ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నారా అనేది తెల్చాలన్నారు.**స్మితకు సవాల్...**కోడ్ ఆఫ్ కండెక్ట్, సివిల్ సర్వేంట్ క్రమశిక్షణ రాహిత్యం కింద స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగవైకల్యం ఉన్న జై పాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటరీ సాధించారని తెలిపారు. స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. రేపటిలోగా ప్రభుత్వం ఈ అంశంపైన స్పందించకపోతే టాంక్ బండ్‌పైన నిరసన తెలియజేస్తామని బాలలత స్పష్టం చేశారు.**స్మిత వ్యాఖ్యలివే...**"ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసు ఉద్యోగాలకు ఎక్కువగా క్షేత్ర స్థాయిలో పని చేయాల్సి ఉంటుంది.. ప్రజల కష్టాలను నేరుగా వినాల్సి ఉంటుంది.. ఇందుకు శారీరక దృఢత్వం, అవసరం.. కొన్నిసార్లు కఠిన సమయాల్లో పని చేయాల్సి ఉంటుంది.. వైకల్యం ఉన్న వారిని గౌరవిస్తున్నాను... కానీ వైకల్యం ఉన్న పైలట్‌ను విమానయాన సంస్థలు నియమించుకుంటాయా? వైకల్యం ఉన్న సర్జన్ సేవలను మీరు విశ్వసిస్తారా?" అంటూ ఐఏఎస్ అధికారిని స్మితసబర్వాల్ ట్వీట్ చేశారు. అయితే దివ్యాంగులపై స్మిత వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# బరితెగించిన రియల్ మాఫియా...

- కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు...
- ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే అక్రమాలు.....
- రెండుసార్లు కూల్చి వేతలు జరిపినా.. మారని వక్ర బుద్ధి..
- తిరిగి యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు...
- కోట్లు కొల్లగొడుతున్న రియల్ మాఫియా...
- మున్సిపల్ పాలకవర్గం ఉన్నట్లా ? లేనట్లా... ?
- అక్రమార్కులకు అండగా నిలుస్తోన్న కమీషనర్
- కోట్లు కూడబెట్టిన కమీషనర్ జ్యోతిరెడ్డి ....
- కన్జర్వేషన్ జోన్ లో అనుమతులు జారీ చేసిన ప్లానింగ్ ఆఫీసర్ .....
- కలెక్టర్ స్పందిస్తేనే .. అక్రమాలు పటా పంచల్....

**కన్జర్వేషన్ జోన్‌లో సాగిస్తున్న అక్రమ నిర్మాణాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు మద్దతు తెలుపుతున్నారు. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కన్నుసన్నల్లో జరుగుతున్న అక్రమ దందాలను మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, హెచ్ఎండిఏ ప్లానింగ్ ఆఫీసర్ యాదగిరిరావులు తమ భుజస్కంధాలపై వేసుకుని అక్రమ నిర్మాణాలను సక్రమంగా మార్చేందుకు కీలక పాత్ర పోషిస్తున్నారనీ బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమీన్ పూర్ గ్రామశివారులోని నవ్యలేవుట్ సమీపంలోనే 'గార్నిత హెూమ్స్' పేరుతో సాగిస్తున్న అక్రమ దందాపై 'తెలంగాణవీణ, జీఎస్9 టీవీ' అందిస్తోన్న ప్రత్యేక కథనం...**









**తెలంగాణవీణ/అమీన్‌పూర్:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ కేంద్రంగా కన్జర్వేషన్ జోన్ లో రియల్ మాఫియా అరాచకం సృష్టిస్తోంది. సర్వే నెంబర్లు 1045/3/1/4, 1046/4/2/3లలో ఎటువంటి నిర్మాణాలకు తవులేదని కన్జర్వేషన్ జోన్ స్పష్టం చేస్తోంది. కానీ ఆర్థ, ధన, రాజకీయ బలంతో నిర్మాణాలకు అనువుగానీ చోట బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టిన ఈ నిర్మాణసంస్థ ప్రభుత్వానికే సవాల్ విసురుతోంది. ప్రజాప్రతినిధుల అండదండలకు, మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి తోడ్పడటంతో అక్రమార్కులు రాజ్యమేలుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అమీన్ పూర్ మున్సిపల్ కమీషనర్ చెప్పిందే వేదం... రాసిందే రాజ్యాగం అన్న చందంగా తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని స్థానిక ప్రజలు ఆక్షేపిస్తున్నారు.

## అసలు కన్జర్వేషన్ జోన్ అంటే ఏమిటీ... ?

నివాస యోగ్యానికి వీలుకానీ ప్రదేశం...కేవలం వ్యవసాయసేద్యానికి ఉపయోగపడే స్థలం. వాటర్ షెడ్ లలో ఉన్న వ్యవసాయ, ఉద్యాన సంస్థలకు సమర్ధత చర్యల ద్వార వినియోగించే నీటి వినియోగాలను తగ్గించడానికి ప్రోత్సహించడం. జోన్ లో ముఖ్యమైన వ్యవసాయ భూములతో అనుసంబంధిత అడవులతో విభజించబడిన పర్యావరణ పరిరక్షణ కల్పించడానికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక చట్టాలను ప్రవేశపెట్టింది. కన్జర్వేషన్ జోన్ లో వ్యవయ ఉత్పత్తులే పండించాలే తప్ప గేటెడ్ కమ్యూనిటీ, బహుళఅంతస్తుల నిర్మాణాలు చేపట్టరాదని ఈ చట్టం చెబుతోంది. ఒక వేళ నిర్మాణాలు చేపట్టాల్సి వస్తే ఆ భూమిలో కేవలం 40 శాతం మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. కానీ ఇక్కడ ఉన్న ఆరు ఎకరాల్లో , ఆరేకరాల స్థలాన్ని మొత్తం నిర్మాణాలకు ఉపయోగించడం వారి అవినీతి అక్రమాలను ఎత్తి చూపిస్తోంది.

## మున్సిపల్ పాలకవర్గం ఉన్నట్టా ? .. లేనట్టా.... ?

కమీషనర్ అండతో... అమీన్ పూర్ మున్సిపాలిటీలో అవినీతి కంపు కొడుతోంది. ప్రభుత్వ వనరులు, ఆస్థులను కాపాడాల్సిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల తో పాటు పాలక వర్గం ఉన్నట్లా లేనట్లా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంలో బాగస్వాములైన ప్రజాప్రతినిధులు అక్రమాలను అడ్డుకోవల్సింది పోయి వారే వారి సన్నిహితులతో పరోక్షంగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్థానిక ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కన్జర్వేషన్ జోన్ కావటంతో ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలను రెండు సార్లు కూల్చివేతలు జరిగాయి. అయినప్పటికీ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి అక్రమ నిర్మాణాలను తన భుజస్కందాలపై వేసుకుని అక్రమార్కులతో చేతులు కలపడంతో అంతా తానై వ్యవహారం నడపటంతో.. అక్రమార్కులు చలరేగిపోతున్నారు. దీంతో ప్రభుత్వానికి రావల్సిన సొమ్ము పక్కదారిన పడుతుందని ఈ ప్రాంత ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు.

## హెచ్ఎండీఏ ప్లానింగ్ ఆఫీసర్ యాదగిరా మజాకా...

హెచ్ఏండిఏ టౌన్ ప్లానింగ్ విభాగమంతా అవినీతి అక్రమాలతో కూరుకుపోయింది. అందుకు ప్లానింగ్ డైరెక్టర్లు పురుషోత్తంరెడ్డి, శివబాలకిష్ణ మొదలుకుని కొందరు ప్లానింగ్ ఆఫీసర్ల వరకు ఈ తెగులు తగిలింది. వీరికీ పైసలు ముట్టజెప్పితే చాలు నడి సముద్రాల్లో కూడ నిర్మాణ అనుమతులు జారీ చేస్తారు. అందులో బాగంగా కజ్జర్వేషన్ జోన్ లో నిర్మాణ అనుమతులు జారీ చేసి కోట్ల రూపాయల ముడుపుల రూపంలో ప్లానింగ్ అధికారి యాదగిరి పొందినట్లు బహిరంగ చర్చే జరుగుతుంది. అవినీతి అక్రమాలతో వందల కోట్ల కొల్లగోట్టిన నేపథ్యంలో పాపం పండి ఏసీబీ చేసిన దాడుల్లో అడ్డంగా దొరికి కటకటాలపాలైయ్యారు. ఇది జగమేరిగిన నగ్నసత్యం.. అదేబాటలో హెచ్ఏండీఏ ప్లానింగ్ ఆఫీసర్ యాదగిరిరావు నడుస్తున్నట్లు ఈ ఆనకొండపై ఏసీబీ దృష్టి సారించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలుస్తోంది. అక్రమార్కులతో చేతులు కలిపి వందల కోట్ల రూ.లు మూటకట్టుకున్న కమిషనర్ జ్యోతిరెడ్డి, అనుమతులు జారీ చేసిన ప్లానింగ్ ఆఫీసర్ యాదగిరిరావు, వీరికి బ్యాక్ బోన్ గా ఉన్న పాలకవర్గంపై జిల్లా కలెక్టర్ స్పందించి బహిరంగ విచా రణ జరిపించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతు న్నారు. ఈ అక్రమాలపై మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి వివరణ కోసం వెళ్లిన తెలంగాణవీణ, జీఎస్9టీవీ ప్రతినిధులకు వివరణ ఇచ్చేందుకు మొఖం చాటేసింది. అత్యవసర సమావేశముం దంటూసమాదానం చెప్పకుండానే కార్యాలయం నుంచి జారుకుంది.

# 317 జీవోపై రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**తెలంగాణవీణ/మంథని/హైదరాబాద్:** 317 జీవోపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి అధ్యక్షతన సోమవారం రోజున క్యాబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో–క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర మాత్యులు గౌరవ శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. -క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం లో వివిధ శాఖల ఉన్నతాధికారులు నవీన్ మిట్టల్, మహేష్ కుమార్ ఎక్కా దత్, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు, అడిషనల్ డీజీ షికా



గోయల్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీమతి దేవసేన, ఇంటర్మీడియట్ బోర్డ్ డైరెక్టర్ శృతి ఓజా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులాల కార్యదర్శి శ్రీమతి అలుగు వర్షిని, సోషల్ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి N. శ్రీధర్, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి అలోక్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, విద్యా శాఖ సంచాలకులు వెంకట నరసింహ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వినయ్ కృష్ణారెడ్డి, బూసని వెంకటేశ్వరరావు తదితర వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

---

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణవీణ/హైదరాబాద్, జూలై 22 :** కేంద్ర బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు స్పందించి తెలంగాణకు తగిన నిధులు వచ్చేలా చూడాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ విభజన హామీలకు సంబంధించి బడ్జెట్ లో నిధులు కేటాయించే విధంగా రాజకీయాలకు అతీతంగా కిషన్ రెడ్డి చొరవచూపాలని కోరారు. సచివాలయ ప్రాంగణంలోని మీడియా సెంటర్ లో మంత్రి పొన్నం మాట్లాడారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు జూలై 7 నుంచి గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా బోనాల వరకు శుభాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రత్యేకంగా హైదారాబాద్ కు సంబంధించి డిఎంఎఫ్‌టి నిధులు కేటాయించడం లేదని తెలిపారు. మెట్రో వాటర్ వర్క్స్, మౌలిక సదుపాయాలు, చెరువుల అభివృద్ధి, 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు చొరవ ,మెట్రో, ఔటర్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరారు. కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని, పదేళ్లుగా తెలంగాణకు స్మార్ట్ సిటీల విషయంలో అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లు పెంచాలని, 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు పెంచలేదని, ఇప్పటికైనా పెంచాలని డిమాండ్ చేశారు. నవోదయ,సైనిక్ స్కూల్ లు మంజూరు చేయాలని, బయ్యారం ఉక్కు కర్మాగారంతో పాటు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కూడా రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.గతంలో టూరిజం మంత్రిగా ఉన్న సమయంలో కిషన్ రెడ్డి రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతా లకు ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. హైదరాబాద్ ని టూరిజం ప్లేస్ గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు తీసుకురావాలని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్ కు, ఉస్మానియా యూనివర్సిటీ, అగ్రికల్చ రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించాలన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడటానికి మేము అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.17 మంది లోక్ సభ, 8 మంది రాజ్యసభ సభ్యులు సమన్వయం చేసుకొని




కలిసి పనిచేస్తామని, ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలపై అధికారులతో కమిటీ తర్వాత మంత్రులు, ముఖ్యమంత్రుల స్థాయిలో పరిష్కారం చేసుకుంటామని వివరించారు. పార్టీలు వేరు..రాష్ట్ర ప్రయోజనాల వేరని, తెలంగాణ ప్రయోజనాల కోసం మేమంతా కలిసి పని చేస్తామని మంత్రి పొన్న ప్రభాకర్ తెలిపారు.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం...
జనరల్
మంగళవారం 23 జూలై 2024

# ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తాహ కార్యక్రమం

**- పాఠశాలలో టిఎల్ఎం పరిశీలిస్తున్న ఎంఈఓ నీలకంఠం**



**తెలంగాణవీణ,పాపన్నపేట,జూలై22:** టిఎల్ఎం ఉపయోగించుకొని కనీస సామర్థ్యాలు సాధన చేసి తగిన ఫలితాలు రాబట్టాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు.జాతీయ విద్యావిధానం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్ష సప్తాహ కార్యక్రమం లో భాగముగా నేడు నాగ్సానిపల్లి, గాంధారి పల్లి,యూసుఫ్ పేట, ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా అందుబాటులో ఉన్న సామాగ్రిని ఉపయోగించి అన్ని సబ్జెక్టుల్లో టిఎల్ఎం తయారు చేసి ప్రదర్శించి విద్యార్థులకు వివరించాలన్నారు. టిఎల్ఎం లను ఉపయోగించుకొని తరగతి వారిగా కనీస సామర్థ్యాలు సాధించి మెరుగైన ఫలితాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, అశోక్ కుమార్,సిద్దేశ్వర్, ముజీబ్,రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుభీమా నమోదుకు అవకాశం



**తెలంగాణవీణ,పాపన్నపేట,జూలై22:** పాపన్నపేట మండలంలో రైతు బీమా నమోదు చేసుకొవా డానికి 2024 సంవత్సరానికి 28 జూన్ వరకు కొత్తగా వచ్చిన పట్టా పాస్ బుక్ దారులు, డిజిటల్ సంతకం అయినా పట్టాదారులు తమ పాసుబుక్ జిరాక్స్ లను,ఆధార్ కార్డులను, నామిని ఆధార్ కార్డు లను జతచేసి అప్లికేషన్ ఫామ్ నింపి సంబంధిత వ్యవసాయ విస్తారణధికారికి ఇచ్చి నమోదు చేయించుకోగలరని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు.దీనికి గాను 18 నుండి 59 సంవత్సరాల రైతులు మాత్రమే అర్హులని,ఆగస్టు 5 వ తేదీ వరకు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. కావున రైతులు అధికారులను సంప్రదించి రైతు బీమా నమోదు ప్రక్రియ చేయించుకోగలరని అన్నారు.ఇది 2024 ఆగస్టు 14 నుండి 2025 ఆగస్టు 13 వరకు వర్తిస్తుందని అయన తెలిపారు.సుమారు 40 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.

# డిక్లరేషన్ హామీలను నెరవేర్చండి



**తెలంగాణవీణ,పాపన్నపేట,జూలై22:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్, స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లు,ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం పాపన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో లక్ష్మణ్ బాబుకి వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా నాయకులు చంద్రన్న,బొక్కల భాగేష్,వడ్ల బాగేష్,మల్లేష్,విట్టల్ యువ మోర్చా నాయకులు రాజ్ కుమార్,ప్రవీణ్,శివాజీ,గోపాల్, విష్ణులు పాల్గొన్నారు.ద

# దాశరథిపై కవి సమ్మేళనంలో "బొమ్మిడి"కి ఘన సన్మానం

**తెలంగాణవీణ,నెల్లికుదురు,జూలై22:** జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో దాశరథి జయంతి వేడుకలు పురస్కరించుకొని తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం లో నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన కవి రచయిత బొమ్మిడి వినోద్ రెడ్డికి ఘన సన్మానం అందుకున్నారు.దాశరథి కృష్ణమాచార్యుల పై స్వీయ రచన చేసి సమ్మేళనంలో ఆలపించి సభికులను ఆనందింప చేసినందుకు మెమెంటో, శాలువాలతో మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న,తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రపు సత్యనారాయణ, అక్షర సేద్య సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు కస్తూరి పులేందర్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు చేతుల మీదుగా సత్కారం చేసి అభినందించారు.

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ-ఎన్యుజే) నూతన జిల్లా కమిటీ ఎంపిక

**- జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్ నియామకం**



**తెలంగాణవీణ,మహబూబాబాద్ జిల్లా,జూలై22:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బుద్ధ భవన్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ-ఎన్.యుజే) నూతన జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల, శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తూ,సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేయాలని సూచించారు.జర్నలిస్టులుగా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి హెల్త్ కార్డులు,అక్రిడేషన్ కార్డులు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా సంఘం నిరంతరం జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేయాలన్నారు.నిజాన్ని నిర్భ యంగా రాసే జర్నలిస్టులకు, సమాజంలో ఎలాంటి అవంతరాలు ఎదురైతే,వాటిని పరిష్కరించే దిశలో సంఘ నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం నూతన మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎంపిక చేయడం జరిగింది.తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకరబోయిన నాగేశ్వర్, ఉపాధ్యక్షులుగా గాడిపల్లి సందీప్,సహాయ కార్యదర్శిగా పల్లె దేవేందర్, కోశాధికారిగా చెలిమెల్ల గణేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,చౌడారపు శ్రీనివాస్, అనంతుల రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి మల్లేష్, గుగులోతు రమేష్, బూరుగు శ్రీకాంత్,గాదె కృష్ణ, మహమ్మద్ అదిల్ అన్వర్ లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు.

# వికాస తరంగిని ఆధ్వర్యంలో వ్యాస రచన డ్రాయింగ్ పోటీలు


**- చిన జీయర్ స్వామి వారి పిలుపుతో విద్యార్థులకు పోటీ పరీక్షలు**



**తెలంగాణవీణ,వరంగల్ జిల్లా,జూలై22:** నర్సంపేట లోని జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రా జకాచార్య త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి ఆదేశాను సారం ఏర్పాటు చేసిన వికాస తరంగిని నర్సంపేట శాఖ వరంగల్ జిల్లా ప్రజ్ఞ,సంస్కార విభాగ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి సమక్షంలో వ్యాస రచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ఇట్టి పోటీలు నిర్వహిస్తున్నారు.విద్యార్థిని విద్యార్థులు 8,9,10 తరగతులు వారు పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు,తెలుగు పండితులు శ్రీ కృష్ణా రావు మాట్లాడుతూ...ఆన్లైన్,ఆఫ్ లైన్ లో జరిగే వ్యస రచన,టైటిల్స్ 1.మాతృభూమి కి కృతజ్ఞతలు,2.దేశ సంరక్షణ దళాలకు కృతజ్ఞత,3.పరాయి పాలన నుండి భారతావని సంకెళ్ళు తెంచి స్వాతంత్రము ఇచ్చిన సమరయోధులకు కృతజ్ఞత వంటి వాటి పై వ్యాసరచనలో విద్యార్థులచే కార్యక్రమం నిజర్వహించారు.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వ్రాశారు.వీటి కార్యదర్శి రంగనాధ స్వామి న్యాయవాది ఇంకో విభాగంలో డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ఈ పోటీల పేపర్స్ వికాస తరంగిని నర్సంపేట,వరంగల్ బాధ్యులకు పంపాలని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ ప్రథమ నగదు రూ.6000, ద్వితీయ రూ.3000,రూ.బహుమతులు ముగ్గురు చొప్పున ఆరుగురికి 2 విభాగాల్లో ప్రశంషా పత్రము వచ్చే ఆగస్ట్ 15న బహుమతుల ప్రధానం కలెక్టర్ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి చేతుల మీదుగా శంషాబాద్ ముచింతల్ జీయర్ మటములో విజేతలకు అందజేస్తారని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాల వేదికగా ప్రధానోపాధ్యాయులు మరియు కే. సారయ్య మాట్లాడుతూ...విద్యార్థుల్లో చదువుతో పాటు క్రమశిక్షణకై ఆధ్యాత్మిక భావాలు ప్రతి పౌరుడు ప్రాంతాల వారిగా భారతవనికి సైను కుల్లా ఉండాలని ఇట్టి వికాస తరంగిని ప్రజ్ఞ సంస్కార విభాగం వల్ల వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని నిర్వాహకులకు అభినందనలు చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యాపాక బృందం బిక్షపతి,శిరీష, కావ్య,ఉమా మహేశ్వర్ విటి మహిళలు రేణుక,త్రివేణి, శ్రీధర్,రాజశేఖర్ పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్**



**తెలంగాణవీణ,తొర్రూర్ రూరల్,జూలై22:** తొర్రూర్ మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధిలో గత ప్రభుత్వం 163 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి ఎవరి స్థలంలో వారే నిర్మించుకునే విధంగా అప్పటి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా మున్సిపాలిటీ ఆరో వార్డులో మొత్తం నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన అమాయక ప్రజలలను ఆసరా చేసుకొని కాంట్రాక్టర్లు రాజకీయ నాయకుల అండ చూసుకొని సిమెంటు రేటు ఐరన్ రేటు కూలీల రేటు పెరిగిందని ప్రభుత్వం ఇచ్చే నిధులతో ఇండ్లు పూర్తి కావు అని ప్రజలను కాంట్రాక్టర్లు మాయమాటలతో వారిని బోల్తా కొట్టి ఒక్కొక్కరి దగ్గర లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు వసూలు చేసి ఇంకా అసంపూర్తిగానే వదిలేసిన ఇండ్లు చాలానే ఉన్నాయి అని తొర్రూర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై విచారణ చేయబట్టి కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని దళితులకు వెంటనే న్యాయం చేయాలని కోరుతు వినతి పత్రం ఇవ్వగా కలెక్టర్ స్పందించి వెంటనే వాటిపై విచారణ చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సీతారాములు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమండ్ల ప్రదీప్ రెడ్డి మాజీ ఎంపిటిసి మంగళపల్లి ఆశయ్య మంగళపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భీముని పాదం పర్యటకులు జాగ్రత్తలు తీసుకోవాలి

**తెలంగాణవీణ,పెద్ద గూడూరు,జూలై22:** విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా భీముని పాదం జలపాతం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహాయక చర్యలు చేపట్టిన గూడూరు ఎస్సై సిహెచ్ నగేష్.సీతానగరం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీముని పాదం జలపాతం ప్రకృతి స్వయంగాలతో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షంతో ఎత్తు పై నుండి పరవళ్ళు తొక్కుతూ జాలువారుతున్న భీముని పాదం జలపాతం పర్యటకులను కనువిందును కలిగిస్తుంది ఈ ప్రకృతి సోయగాలను చూడడానికి పర్యటకులు వివిధ జిల్లాల నుండి బారులు తీరుతున్నారు.ఈ ప్రకృతి రమణీయతను చూసి పర్యటనలు వన ప్రేమికులు మంత్రముగ్ధులు అవుతున్నారు భీముని పాదం జలపాతాన్ని చూడడానికి వస్తున్న పర్యటకులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జలపాతం వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో లోపట దిగకుండా తాడును కట్టి ఎయిర్ ట్యూబును, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి రిస్క్ టీం ప్రొటెక్షన్ గా అందుబాటులో ఉంచి, తగు చర్యలు చేపట్టిన లిగూడూరు ఎస్సై సిహెచ్ నగేష్.జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం పరవాళ్ళు తొక్కతున్న భీముని పాదం జలపాతం.జలపాతంనికి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండటంతో స్వయంగా తానే సహాయక చర్యలు చేపట్టడం జరిగింది.

# బదిలీతో వెళ్తున్న అధికారికి సన్మానం చేసిన మాజీ ఎంపీటీసీ

**- గ్రామ ప్రజలు సహాయ సహకారం వెళ్లకట్టలేనిది కార్యదర్శి మురళి**

**తెలంగాణవీణ,పెద్దవంగర,జూలై22:** పెద్దవంగర మండలం లోని గ్రామసచివాలయం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో మురళి మాట్లాడుతూ..వడ్డెకొత్తపల్లి, బొత్తల తండా, బీమ్లు నాయక్ తండా ప్రజలు అందరి ఆదరాభిమానాలతో నేను మీ గ్రామంలో ఐదేండ్ల పాటు విజయవంతంగా పని చేయగలిగాను.కానీ వృత్తి ధర్మంలో భాగంగా నేను ఎర్రబెల్లిగూడెం కు ట్రాన్స్ఫర్ కావడమైనది.ఈ ఐదేండ్ల పాటు గ్రామస్థులు అందించిన సహకారం వెల కట్టలేనిది,మరువలేనిది.మాజీ సర్పంచ్ ప్రవీణ్ రావు.మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్.మాజీ ఎంపీటీసీ ఝాన్సీ ,మాజీ వార్డు సభ్యులు, మాజీ కోఆప్షన్ మెంబర్లు, గ్రామ స్థాయి అధికారులైన వారి అశేష కృషి మూలంగా ఏ ఆటంకాలు లేకుండా గ్రామ పాలన కొనసాగింది ముఖ్యంగా గ్రామ పంచాయతీ సిబ్బంది పని తీరు అద్భుతంగా చేసారని గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు నాకు అందించిన తోడ్పాటు.నాకు ఉద్యోగ ఓనమాలు నేర్పిన వడ్డేకొత్తపల్లి ని నేను ఎన్నటికీ మరిచిపోలేను. నేను ఈ రోజు వడ్డేకొత్తపల్లిని వీడుతున్న సందర్భంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు, తెలియజేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ సాయిని ఝాన్సీ.డాక్టర్ రాజ్ కుమార్.అంగన్వాడీ టీచర్స్ సుకన్య. కారోబార్ పరశురామ్. ఆశవర్కర్స్ రజిత. హేమలత. ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్. సి ఎ నిర్మల. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముద్ర లోన్ ఇచ్చేలా బ్యాంకు మేనేజర్‌పై చర్యలు చేపట్టాలి

**తెలంగాణవీణ,చెన్నారావుపేట,జూలై22:** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గాల అసెంబ్లీ ఇన్చార్జి ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూససుదర్శన్ చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన పౌల్ట్రీ ఫార్మ్, డైరీ ఫామ్ నిర్వహిస్తున్న నిర్వాకుడు కాటా కుమారస్వామికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన ముద్ర లోన్ లేదా పీఎం ఈఏసి కిసాన్ క్రెడిట్ లాంటి పథకాలలో ఏదో ఒకటి లోను ఇచ్చేలా చెన్నారావుపేట బ్యాంకు మేనేజర్ పై చర్యలు చేపట్టి ఆయన నాటుకోళ్లను మరియు ఆవులను దూడలను కాపాడాలని వరంగల్ జిల్లా నియోజకవర్గాల ఇన్చార్జి కాంగ్రెస్ నాయకుడు కూస సుదర్శన్ పటేల్ కోరారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నాటు కోళ్లు మరియు ఆవులు వాటి దూడలు తడుస్తూ మూగజీవాలు బలైపోతున్నాయి. కావున మానవతా దృక్పథంతో నైనా అన్ని అర్హతలు కలిగిన కాట కుమారస్వామికి లోను మంజూరు చేసి మూగజీవాలను కాపాడాలని బ్యాంక్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు స్పందించి అతనికి లోను మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే జిల్లా కలెక్టర్ మరియు బ్యాంక్ జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేస్తామని, బ్యాంకు ముందు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోపు శ్రీనివాసరెడ్డి ,ప్రధాన కార్యదర్శి బోల్లపల్లి మల్ల స్వామి,వరంగల్ యూత్ కన్వీనర్ సాధ బోయిన రాజు ,వర్ధన్నపేట ఇన్చార్జి మల్లెపాక నాగరాజు ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి జాటోత్ యాకూబ్ ,మండల గౌరవ అధ్యక్షులు గూగుల్ లోతు అమ్ము నాయక్, యూత్ మండల అధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి చెలుకలపల్లి రాజు, దుగ్గొండి మండల అధ్యక్షులు అమరేందర్‌లు పాల్గొన్నారు.



సచివాలయంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన హైదరాబాద్ జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం లో పాల్గొన్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్. ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు నియోజకవర్గం లో ఉన్న సమస్యలు బడ్జెట్ సమావేశాల్లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి అవసరమైన అంశాలు తదితర వాటిపై సమీక్ష చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

– తెలంగాణ వీణ/కంటోన్మెంట్



బోయిన్ పల్లి మార్కెట్ యార్డులోని హమాలి అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్.అనంతరం ఆయన ను శాలువా తో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మార్కెట్ మాజీ డైరెక్టర్ దేవుల పల్లి శ్రీనివాస్, శ్యామ్,కుమార్, నర్సింహ,గట్టయ్య,ఎల్లయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

– తెలంగాణ వీణ/కంటోన్మెంట్

## దమ్మాయిగూడ మున్సిపల్లో ఏసీబీ దాడులు...

**- ఇంటి నిర్మాణం విషయంలో కమిషనర్ డబ్బుల డిమాండ్ -లంచం తీసుకుంటూ... పట్టుబడ్డ దమ్మాయిగూడ కమిషనర్ -రూ. 30వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు ...**



**తెలంగాణవీణ, కీసర:** దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. ఇంటి నిర్మాణం విషయంలో అనుమతి కొరకు కమిషనర్ డబ్బులు డిమాండ్ చేశాడనీ, రూ. 50వేలు ఇవ్వాలని లేదంటే అనుమతి ఇవ్వాలేని కమిషనర్ డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు సుదర్శన్ చేసేదేమీ లేక గత పది రోజుల క్రితమే రూ.20వేలు ఇచ్చి , ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. తన స్థలాన్ని ఆక్రమించుకుని మిగితా సొమ్మను సోమవారం రూ.30వేలు కమిషనర్ కి ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.




# నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు సమిష్టి కృషి చేయాలి: కమీషనర్ సుధీర్ బాబు

**తెలంగాణవీణ, మల్కాజిగిరి:** నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు విధానాలు ,సివిల్ వివాదాలకు పోలీసులు దూరంగా ఉండాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు కోరారు. రోడ్డు ప్రమాదాల విశ్లేషణ, నివారణ బృందాల ఏర్పాటుకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు,ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో సోమవారం కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని కమీషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని, నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యలతో స్టేషన్ కు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేయాలని, సైకిల్ ద్వారా కూడా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు తమ పరిధిలో ఉండే స్టేషన్లను క్రమం తప్పకుండా చెక్ చేయాలని, సమర్థవంతంగా పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్యం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ఆయా విభాగాల్లో పని చేసేందుకు అవకాశం ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా సివిల్ వివాదాలలో పోలీసులు పాల్గొనకూడదు అన్నారు. తమ విధి



నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని, చట్టపరిధిలోనే పనిచేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షారేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్థులు తప్పించుకోవడానికి వీలు లేని విధంగా విచారణాధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని, నేరస్తులకు గరిష్ఠశిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద విశ్లేషణ , నివారణ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, కేవలం ఎస్ఓటీ బృందాలు మాత్రమే కాకుండా గతంలో ఎస్ఓటీలో పనిచేసిన అనుభవం ఉన్న అన్ని విభాగాల అధికారులు ,సిబ్బంది



డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అరికట్టడం తమ బాధ్యతగా భావించాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా కల్తీ విత్తనాలను అరికట్టాలని, అటువంటి దుకాణాల మీద దాడులు చేయాలని సూచించారు .జిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల ద్వారా బాధితులు కోల్పోయిన డబ్బు మొత్తం రికవరీ అయ్యేలా పని చేయాలని సూచించారు. ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైం అరవింద్ బాబు, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం- వివిధ సమస్యలు సెమినార్

**తెలంగాణ వీణ/ఓయూ:** భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత, కనీస మద్దతు ధరల విధానం, వ్యవసాయ కమిషన్, మార్కెటింగ్ వ్యవసాయంపై డబ్లు టి ఓ ప్రభావం ఎలా ఉంది అనే అంశాలపై డాక్టర్ కాటిపాగ యుగంధర్ అధ్యక్షతన ఓయూ లో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో వన్డే లెక్చరర్స్ ఆన్ వేరియస్ ఇష్యూస్ ఆఫ్ అగ్రి కల్చర్ అనే అంశంపై వివిధ ప్రొఫెసర్లు మాట్లాడారు. ప్రొఫెసర్ విజయ్, ప్రొఫెసర్ రాములు, ప్రొఫెసర్ పున్నయ్య, రైతు వేదిక ఫౌండర్ కన్నె గంటి రవి మాట్లాడారు. రైతు పండించే పంటకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం గిట్టుబాటు ధరలను నిర్ణయిస్తుంది. కానీ రైతు పండించే పంటపై పెట్టుబడి ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ధర మాత్రం చాలా తక్కువగా ఉంటుంది. దాని వలన రైతు నష్టపోవడం జరుగుతుందని అన్నారు. కావున రైతు పండించే పంటకు ధరను నిర్ణయించేటప్పుడు పెట్టుబడి వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని ధరను నిర్ణయించాలని, రైతుకు మిగులు రాబడి వచ్చే విధంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగంపై డబ్ల్యూటీవో ప్రభావం వల్ల సేంద్రియ వ్యవసాయం తగ్గి శాస్త్ర




సాంకేతిక బద్ధమైన పద్ధతుల ద్వారా వ్యవసాయ దిగుబడిని కొనసాగిస్తున్నారన్నారు. దానివల్ల వ్యవసాయ ప్రాధాన్యత తగ్గి పారిశ్రామిక సేవా రంగాలపై ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పెరుగుతున్నాయని కొనియాడారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు మార్కెటింగ్ సమస్యలు, గిడ్డంగుల కొరత వల్ల మార్కెట్లలో ధాన్యం నిల్వ ఉంచలేని పరిస్థితి ఉందని మార్కెటింగ్ సదుపాయాలను పెంచాలని గిడ్డంగి సౌకర్యాల కొరత తగ్గించి మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ సౌందర్య, రీసెర్చ్ స్కాలర్స్ తాళ్ల అజయ్, లోషిపాక గణేష్, సుమంత్, ఏలేందర్, దేవేందర్, బాబురావు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతలకు నియంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం...

**- దుర్వాసనతో రోగుల ఇక్కట్లు...**
**- మరుగుదోడ్ల కంపు...**






**తెలంగాణవీణ, కాప్రా:** కుషాయిగూడలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. జమ్మిగడ్డలోని ఈ ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. అయితే ఆరోగ్యకేంద్రంలోని మరుగుదోడ్లనుంచి భరించలేని దుర్వాస వ్యాపించడంతో వచ్చిపోయే రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అసలే వర్షకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే సమయం దీనికి తోడు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలోని మురుగుదోడ్లే ఆనారోగ్య సమస్యను తెచ్చిపెట్టేలా ఉన్నాయని పలువురు ఆరొపిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతకు అందరి బాధ్యతగా వ్యవహరించాలని చెప్పే మున్సిపల్ సిబ్బందే బాధ్యతరహీత్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టాయిలెట్స్ శుభ్రంగా లేక దుర్వాసన వస్తుండటంతో ప్రజలు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టాయిలెట్స్ లో శుభ్రత, నిర్వహణ సరిగాలేక మలమూత్రాలతో దుర్గంధం వ్యాపిస్తోందనీ రోగులు వాపోతున్నారు. ఇదేమని ఆసుపత్రి సిబ్బందిని అడిగితే నిర్వహణ భాధ్యత జీహెచ్ఎంసీ పరిధిలో ఉందని వారిమి పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా కాప్రా మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ఇక్కడి మరుగుదోడ్లను శుభ్ర పరిచి దుర్గంధం, దోమలు రాకుండా అరికట్టాలని ఆనారోగ్యం బారీన పడకుండా తగిప చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌లో అందరికీ అవకాశాలు వస్తాయి: పట్నం సునీత మహేందర్ రెడ్డి



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** కాంగ్రెస్ పార్టీ అందరిదీ ,అందరికీ అవకాశాలు వస్తాయి, ఎవరూ నిరుత్సాహ పడవద్దని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ పట్నం సునీత అన్నారు. సునీత మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, మూసాపేటలోని శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా ఎల్లేష్ యాదవ్, ఇతర కార్యవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పోరాటపటిమతోనే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు, పార్టీ మీద ప్రతి కార్యకర్తకు హక్కు ఉందని . పార్టీలో ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందని అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ,ఆలయాలు ఆధ్యాత్మిక సేవా కేంద్రాలుగా ఉండాలని, ఆలయాల్లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని అన్నారు, నియోజకవర్గంలో ఎండోమెంట్ పరిధిలో 25 ఆలయాలు ఉన్నాయని వీటన్నిటికీ త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు, కాంగ్రెస్ పార్టీ పండుగ ఇప్పుడే ప్రారంభమైందని మున్ముందు ఇలాంటి పండగలు ఎన్నో జరుగుతాయన్నారు. ఆలయాలను మరింత అభివృద్ధి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పుష్ప రెడ్డి ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి వేణు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి లక్ష్మయ్య గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తూము సంతోష్ రాఘవేంద్ర సతీష్ గౌడ్ రేష్మ కార్యవర్గ సభ్యులు సుధాకర్ స్వరూప ముదిరాజ్ సత్యనారాయణ కరక నర్సింగరావు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలి: డా. వట్టికూటి రామారావుగౌడ్



**తెలంగాణ వీణ/ఓయూ:** సర్దార్ పాపన్న మహారాజ్ జయంతి రోజు సెలవు ప్రకటించాలని జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డా. వట్టికూటి రామారావు గౌడ్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి ఉత్సవాల సూల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామారావు గౌడ్ మాట్లాడుతూ 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పరిపాలనలో ఏడున్నర నెలలు గోల్కొండను పాలించిన బహుజన చక్రవర్తి పాపన్న మహారాజ్కు తగిన ప్రాధాన్యతను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇవ్వాలని కోరారు. పాపన్న విజయంతిని జనగాం జిల్లాను పాపన్న జిల్లాగా ప్రకటించాలని, పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్పై తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిదంగా పాపన్న కోటలు శిథిలమైపోతున్నందున వీటిని పరిరక్షించాలని పాపన్న చరిత్రను సీబీఎస్ఈ సిలబస్ గా పెట్టాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పాపన్న మహారాజ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న మహారాజ్ కోసం ప్రభుత్వాలు బడ్జెట్ కెటాయించాలని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జైగౌడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, గుండ్రాతి నారాయణగౌడ్లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జైగౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జాతీయ అధికార ప్రతినిది, శేషగాని నరేష్ గౌడ్, మహిళా రాష్ట్ర అధ్య క్షురాలు గౌదగోని విమలాగౌడ్, మహిళా జాతీయ నాయకురాలు చకన అనురాధ గౌడ్, దంగోళ్ల మురళీగౌడ్, వారాగౌడ్, అంజిగౌడ్, రఘునాద్ గౌడ్. నాగరాజు గౌడ్, అంకెన గారా శ్రీనివాస్ గౌడ్, వెంకటరమణ గౌడ్, శంకర్ గౌడ్, కొండరాజేష్ గౌడ్, లింగారావు, మధుసూధన్ గౌడ్, బీసు వెంకటేష్ గౌడ్, స్వామీ గౌడ్, సత్యంగౌడ్, చక్రధర్ గౌడ్తో పాటు రెండు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలని బీజేపీ తహసిల్దార్‌కు వినతి



**తెలంగాణవీణ, కాప్రా:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో నిర్లక్ష్యం వహిస్తోందనీ బీజేపీ ఆరోపించింది. బిసి డిక్లరేషన్ ప్రకటించి, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలకు ద్రోహం చేస్తుండడాన్ని నిరసిస్తూ సోమవారం కాప్రా తాసిల్దార్ కు వినతి పత్రాన్నిఅందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసిన వారిల బిజెపి ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు మంగేష్, ఉపాధ్యక్షులు రేగొండ వెంకటేశ్వర్లు, నాయకులు సందీప్, నాథం, రమేష్ యాదవ్, కనుకుల రజినీకాంత్ రెడ్డి, వి. రాంబాబు రామసాని ప్రభాకర్ రెడ్డి, రామసాగర్ కిషోర్ చారి, పృథ్వీ,అప్పి, సిహెచ్. సోమేష్ నాయుడు,బాలచెందర్, మంజునాథ్, జగన్ చారి, గండయ్య వినోద్, సోమేష్ నాయుడు, రాంబాబు, మర్రిమోహన్ రెడ్డి, కిషోర్ లక్ష్మణ్ గౌడ్, సుదుగుమహేందర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# చిల్కానగర్ డివిజన్‌లోని 3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులు త్వరలో ప్రారంభం: కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్లోని హిందూ స్మశాన వాటిక పనులు టెండర్ ప్రక్రియ ద్వారా దక్కించుకున్న కాంట్రాక్టర్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్మశాన వాటికను సోమవారం సందర్శించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మరియు జిహెచ్ఎంసి ఈఈ నాగేందర్, డిఈ నిఖిల్ రెడ్డి, ఏ. ఎఇ రాజ్ కుమార్, కాంట్రాక్టర్ కి వైకుంఠధామంలో చేయాల్సిన పనుల డిజైన్స్ చూపిస్తూ పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.త్వరలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిచే శంకుస్థాపన అనంతరం పనులు ప్రారంభిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డిఈ నిఖిల్ రెడ్డి, ఏ ఈ రాజ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్,విబి నరసింహ,బొల్లం లక్ష్మణ్, శ్యామ్, బాలు పాల్గొన్నారు.





# జంట సర్కిల్ కమిసనర్లకు బీజేపీ నాయకుల వినతి

**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** షాపూర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన పాఠశాల వంతెనను పనులు పూర్తయినను ఇప్పటివరకు ఆరంభించకపోవడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది ఇప్పటికే పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు ఈరోజు కుత్బుల్లాపూర్ జంట సర్కిల్లో కమిషనర్లను కలిసి వచ్చే పది రోజుల్లో వంతెనను ప్రారంభించాలని లేనిచో బిజెపి నాయకత్వంలో వంతెనను ప్రజల సహకారంతో తామే ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డా ఎస్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ సాయి జైవంత్, డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ సాయినాథ్ నేత ఓ బి సి కన్వీనర్ శ్రీధర్ వర్మ సుభాష్ నగర్ సెక్రటరీ భీంరాజు బీజేవైఎం శ్యామ్ కిరణ్ రెడ్డి, గుట్ట ఐటీ కన్వీనర్ రామ్ పటేల్ పాల్గొన్నారు.

# మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో ప్రతిభ చూపిన బుడోకాయ్ విద్యార్థినీ, విద్యార్థులు





**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలను కోట్లవిజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కుత్బుల్లాపూర్ లోని కామేశ్వరరావు సమక్షంలో బుడోకాయ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 60 మందివిద్యార్థిని ,విద్యార్థులు సోమవారం జరిగిన మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్పోటీలలో 40 మంది బంగారు పతకాలను 20 మంది సిల్వర్ పథకాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. వారు మా ట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళల పై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మ హిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు.

# మల్కాజిగిరి డిసి రాజుకి బిజెపి నేత మోహన్ యాదవ్ వినతి

**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** బిజెపి సీనియర్ నేత మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రజావాణిలో బీసీ రాజుకు వినతి పత్రం అందజేశారు . మౌలాలి మెయిన్ రోడ్ లో వాహనాలు స్పీడ్ గా వెళ్లడం వల్ల పలు కాలనీలకు రోడ్ క్రాసింగ్ చేయడానికి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందని గతంలో చాలాసార్లు రోడ్ ప్రాసెసింగ్ సమయంలో యాక్సిడెంట్ జరిగాయని , హనుమాన్ నగర్ జవహర్ నగర్ టర్నింగ్ ప్లేస్‌లో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని , క్లాసిక్ ఫంక్షన్ హాల్ ఎదురుగా గాంధీనగర్ వెళ్లే దారిలో చాలా గుంతలు ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మత్తు చేయాలని వినతి పత్రంలో తెలిపారు.వెల్ఫేర్ ఉపాధ్యక్షులు బిక్షపతి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేఖర్ వేణు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
NEWS
మంగళవారం 23 జూలై 2024



## రైతులు రైతు భీమా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** మర్కుక్ మండలంలోని మర్కక్, ఎర్రవల్లి మరియు దామరకుంట రైతు వేధికలలో 2024 సంవత్సరానికిగాను రైతు భీమా నమోదు వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి టి .నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు బీమా పథకం లో కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చినవారు మరియు రైతు బీమా లో ఇది వరకు నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి. అని, 18సం . నుండి 59 సం . లోపు వయస్సు గల పట్టాదారులు అర్హులు అని తెలిజేశారు. దీనికి గాను రైతు బీమా ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ జతపరిచి రైతు వేదిక లో వెంటనే సమర్పించగలరని తెలియజేసారు. రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు, ఈ ప్రేమియంని తెలంగాణ ప్రభుత్వం భరిస్తుం ది అని తెలిజేశారు . ఏ కారణం చేత రైతు మరణించిన రైతు నామినికి 5లక్షల భీమా అందించబడును. రైతు భీమా లో పేరు తప్పుగా నమోదు జరిగిన లేదా మీరు ఎంచుకున్న నామిని మరణించిన లేదా మీరు మీయొక్క నామిని ని మార్చుకోవాలి అనుకున్నా వెంటనే మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రది ంచి మార్పులకు దరఖాస్తు చేసుకోగలరు అని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్ మరియు అశ్విని , రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన వారు కల్యాణ లక్ష్మి, సాద్ ముబారక్ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

**- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** అర్హులైన వారు కళ్యాణ లక్ష్మి సాద్ ముబారక్ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం నేరేడు మెట్‌లోని మల్కాజ్గిరి తాసిల్దార్ కార్యాలయంలో మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లకు సంబంధించి లబ్ధిదారులకు 70 చెక్కులను తాసిల్దార్ సీతారాంతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, సునీత శేఖర్ యాదవ్, మేకల సునీత రాము యాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, శాంతి శ్రీనివాసరెడ్డి, సబిత అనిల్ కిషోర్, ప్రేమ కుమార్, బిఆర్ఎస్ నేతలు రావుల అంజయ్య, జోగి శ్రీనివాస్, సత్తయ్య, భాగ్య నందన రావు, తదితరులు పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను ఖండించిన కిరణ్ గుత్తికొండ

**- తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి, రాష్ట్ర అధ్యక్షులు**

**తెలంగాణ వీణ,హైదరాబాద్:** స్మితా సబర్వాల్ మాటలు చట్టాలను, కోర్టు తీర్పులను తప్పు పట్టే విధంగా ఉన్నాయి.సమస్త వికలాంగుల మనో భావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముంబై కి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ సురేష్ అద్వానీ గురించి మీకు తెలుసా? ఉత్తమ పార్ల మెంటీరియన్ అవార్డు పొందిన జైపాల్ రెడ్డి గురించి మీకు తెలుసా? సివిల్స్ మొదటి ర్యాంకర్ హీరా సింఘాల్ మీకు తెలియద? స్టిపెన్ హాకింగ్ గురించి మీకు తెలుసా? పైన తెలిపిన వారందరు దివ్యాంగులే ఒకొక్కరు ఒక్కొక్క నైపున్యంతో పట్టుదలతో ఉన్నతమైన పదవులు పొందడమే కాకుండ మీ లాంటి ias,ipsలకు ఆధర్శంగ నిలిచారు,లక్షల మంది వికలాంగులు అద్భుత నైపుణ్యం కలగి ఉన్నారు.జాతీయ,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ప్రత్యేక చట్టలు,రిజర్వేషన్లు కల్పిస్తుంన్న ఈరోజులలో మీరు ఉన్నతమైన పదవిలో ఉండి ఇలాంటి వాఖ్యలు చేయడం సబబు కాదు అందచందాలను చూసి పదవులు ఇవ్వరు వారి వారి తెలివి తేటలను వారి నైపున్యాన్ని చూసి పదవులు ఇవ్వడం జరుగు తుంది.2016 వికలాంగుల చట్టం ప్రకారం స్మీత సబర్వాల్ యావత్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి,




# ప్రపంచ శాంతికి మన - పల్లెటూరి పిల్లోడు నీల చంద్రం

**- ప్రపంచంలో ఉన్న పేద దేశాల శాంతి స్థాపన కోసం**
**- జవాన్ బొక్కి వెంకటేష్ ఎంపీక**

**తెలంగాణ వీణ/ సిద్దిపేట జిల్లా:** ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పనిచేసే శాంతి సేన కోసం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన జవాన్ బొక్కి వెంకటేష్ ఎంపీక కావడం చాలా అభినందనీయమని సిద్దిపేట జిల్లా బిజెపి ఎక్స్ ఆర్మీ సెల్ కన్వీనర్ రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యతరగతి రైతు కుటుంబం అయినా బొక్కి ముత్యాలు లక్ష్మి దంపతుల చిన్న కుమారుడైన వెంకటేష్ చిన్నప్పటి నుండే ఆర్మీలో చేరి దేశ సేవ చేయాలనే బలమైన కోరిక ఉండేది. దానికి అనుగుణంగానే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వెంటనే ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ లో చేరి 18 సంవత్సరాలలోనే ఆర్మీలో ఎంపికయ్యారు. 2018 సంవత్సరంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వెంకటేష్ 19 మద్రాస్ రెజిమెంట్ లో కార్యనియుక్తుడై ఉన్నాడు. ఈ మధ్యనే ఆర్మీలో అన్నిటికన్నా కష్టమైన రాష్ట్రీయ రైఫల్లో ఆంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్ లో పాల్గొని వచ్చిన వెంకటేష్ ఆరు నెలలు తిరగకుండానే ఐక్యరాజ్యసమితి పరిధిలో పనిచేసే శాంతి సేనలో ఎంపిక కావడం ఈ సిద్దిపేట జిల్లాకే



గర్వకారణమని నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మ నాన్నల ఆశీర్వాదంతో (యూ ఎన్ )మిషన్ లో భాగంగా లేబనాన్ దేశానికి వెళ్లి అక్కడ భారతదేశం యొక్క ప్రతిష్ట పెంపొందించే విధంగా పని చేసి రావాలని నీల చంద్రం ఆకాంక్షించారు. గంజాయి మత్తు పదార్థాల, మరియు ప్రేమ పెళ్లిల పేరుతో తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ మెట్లు వెక్కిస్తూ తల్లిదండ్రుల



ప్రతిష్టను దిగజారుస్తూ మనోవేదనకు గురిఅయ్యేటట్లు చేస్తున్నా యువత,వెంకటేష్ లాంటి వారిని ప్రేరణగా తీసుకొని తమ ఎంచుకున్న రంగాలలో ఉన్నత%శీ%గా రానించి భారతదేశ ప్రతిష్టత మరియు గౌరవాన్ని పెంచాలని నీల చంద్రం ఈ సందర్భంగా కోరారు. బొక్కి వెంకటేశుని కలిసి అభినందించిన. ఆజాద్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ మమ్మద్ షఫీ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేర్యాల, కొమురవెల్లి ,మద్దూరు, దూల్మిట్ట మండలాలను జనగామ జిల్లాలో కలుపుతానన్న వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలి...

**- చేర్యాల ప్రాంతానికి మరోసారి ద్రోహం చేయాలని చూస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి - చేర్యాల కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాలు సిద్దిపేట జిల్లా లో కొనసాగాలి.... - చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి.... - చేర్యాలను పాత నియోజకవర్గ కేంద్రం గా పునరుద్ధరించాలి - చేర్యాల ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే ఎంతటి వారినైనా సహించేది లేదు - పోరాటా లకు సిద్ధమై చేర్యాల ప్రాంతద్రోహులకు బుద్ధి చెప్పాలి... సిపిఐ (ఎం).**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**చేర్యాల జులై 22: ఆదివారం రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొమురవెల్లి దేవస్థానానికి, చేర్యాలకు వచ్చిన సందర్భంలో చేర్యాల ప్రాంతద్రోహి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇచ్చిన సలహా మేరకు మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని చేర్యాల ప్రాంత చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట మండలాల ప్రజలు గత ఎనిమిది సంవత్సరాలుగా సిద్దిపేట జిల్లాలో కొనసాగుతున్నారని మళ్లీ ఈ మండలాలను జనగామ జిల్లాలో కలుపుతానన్నడం ఇక్కడి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా తీన్మార్ మల్లన్న మాటలు ఉన్నాయని వెంటనే జనగామ జిల్లాలో కలిపే మాటలను వెనుకకు తీసుకోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల



మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున తీన్మార్ మల్లన్న మాటలను వెనక్కు తీసుకోవాలని చేర్యాల అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంతానికి తరచుగా ద్రోహం తలపెడుతున్న చేర్యాల ప్రాంత ద్రోహి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో మాట్లాడించినట్లుగా ఈ మాటలు ఉన్నాయని వీటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని గత కొంతకాలంగా చేర్యాల ప్రాంతం సిద్దిపేట జిల్లాలోనే కొనసాగుతూ చేర్యాల ప్రాంతాన్ని రెవె న్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, అదేవిధంగా గతంలో చేర్యాల నియోజకవర్గంగా కొనసాగే దాన్ని రద్దు చేయడం జరిగిం దని మళ్లీ చేర్యాలను నియోజకవర్గ కేంద్రంగా పునరుద్ధరించాలని చేర్యాల ప్రజలు పోరాడుతుంటే ఇందుకు భిన్నమైన వ్యాఖ్యలను చేయడం చేర్యాల ప్రాంత ప్రజలు సహించరని చేర్యాల ప్రాంత ప్రజల మనోభావాలకు భిన్నంగా వ్యవహరిస్తే చేర్యాల ప్రాంత ప్రజలను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో భారీ పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడుతుందని ఈ పోరాటాల తోనే చేర్యాల ప్రాంతద్రోహులకు సరైన గుణపాఠం చెప్పాలని, చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా పాత నియోజకవర్గ కేంద్రంగా సాధించేందుకు ప్రజలంతా సిపిఎం నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, దూల్మిట్ట మండల బాధ్యులు చొప్పరి రవికుమార్,చేరియాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగ రాజు, జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, దాసరి ప్రశాంత్, అత్తిని శారద, ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి,మల్లేశం, దర్శనం రమేష్, తేలు ఇస్తారి, ఆముదాల రంజిత్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బక్కేల్లి బాలకిషన్, విష్ణుమూర్తి, చక్రపాణి, ఎల్లయ్య, బాలస్వామి, బ్రహ్మయ్య, తాడూరి భరత్, మైసంపల్లి రాహుల్, శనిగరం కిష్టయ్య పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారు మూసీ నది కంటే మురికివాడల అభివృద్ధి తక్షణ కర్తవ్యంగా ఉండాలి

**- రక్షణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్**




**తెలంగాణ వీణ/ఓయూ:**ప్రపంచ నగరమైన హైదరాబాద్ పర్యాటక అభివృద్ధి కోసం మూసీ నది ప్రక్షాళన దిశగా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని 775 నోటిఫైడ్ మురికివాడలు 2000 పైగా అన్ నోటిఫైడ్ మురికివాడల్లో 30 లక్షలకు పైగా ప్రజలు జీవిస్తున్నారని చినుకు పడితే వారి బతుకులు అతలాకుతలం అవుతున్నాయని ముందుగా మురికివాడలో లేని హైదరాబాదు నగరంగా తీర్చిదిద్దిన తర్వాత మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి



వినోద్ కుమార్ విమర్శించారు సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి పేద ప్రజల ఓట్లే కారణమని మురికివాడల్లో నివసిస్తున్నది దళిత ముస్లిం బీసీ అగ్రకుల పేదలని వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని ప్రస్తుత ప్రభుత్వం వారికి ఇల్లు కట్టించకుండా మూసీ నది సుందరీకరణ దిశగా అడుగులు వేస్తున్నదని మరి మూసీ నది చుట్టూ ఉన్న ఈ మురికివాడల పరిస్థితి ఏమిటని వారి బతుకులు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏమాత్రం మారలేదని కాంగ్రెస్ కూడా సంపన్నులైన కమ్మ వెలమ కులాలకు ఐదు ఎకరాల చొప్పున ప్రభుత్వ భూమిని కేటాయిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ పేద ప్రజల గృహ నిర్మాణం కోసం సెంటు భూమి కూడా ఇస్తానని ప్రకటించలే దని ఆయన విమర్శించారు పేద ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధ మవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు తక్షణమే మురికివాడల్లో విద్య వైద్యము ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారికి స్థిర నివాసాలు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు



తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుగు...
మంగళవారం 23 జూలై 2024
క్రీడలు





## పారిస్ ఒలింపిక్స్: భారత అథ్లెట్లకు శిక్షణ.. ఎవరికి ఎంత ఖర్చు?

**ఇంటర్నెట్ డెస్క్:** విశ్వ క్రీడా సంబరం ఒలింపిక్స్ ఈనెల 26 నుంచే ప్రారంభం కానుంది. సరిగ్గా వందేళ్ల తర్వాత ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇస్తోంది ఫ్రాన్స్ రాజధాని పారిస్. ఎప్పట్లాగే ఎన్నో ఆశలతో భారత బృందం కూడా ఒలింపిక్స్‌కు సిద్ధమైంది. ఈ ఒలింపిక్స్‌లో 117 మంది అత్యున్నత క్రీడా వేదికపై తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అథ్లెటిక్స్‌లో అత్యధికంగా 29 మంది బరిలో ఉండగా.. షూటింగ్‌లో 21 మంది, హాకీలో 19 మంది పోటీ పడనున్నారు. తర్వాతి స్థానాల్లో టేబుల్ టెన్నిస్ (8), బ్యాడ్మింటన్ (7), రెజ్లింగ్ (6), ఆర్చరీ (6), బాక్సింగ్ (6), గోల్ఫ్ (4), టెన్నిస్ (3), స్విమ్మింగ్ (2), సెయిలింగ్ (2) క్రీడలకు ప్రాతినిధ్యం దక్కింది. జూడో, రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్, ఈక్వెస్ట్రియన్ నుంచి ఒక్కొక్కరు బరిలో ఉన్నారు. ఇందులో పురుష అథ్లెట్లు 70 మంది కాగా.. మహిళల సంఖ్య 47.విశ్వక్రీడల్లో భారత్ తరఫున సత్తాచాటి పతకాలు తీసుకొచ్చేందుకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ 'టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం' పేరుతో క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించింది. ఇందుకు రూ.470 కోట్లకు పైగా వెచ్చించింది. ఇందులో కొంత మొత్తాన్ని సీఎస్ఆర్ నిధుల రూపంలో సేకరించారు. కొంతమంది అగ్రశ్రేణి అథ్లెట్ల కోసం భారీ మొత్తంలో ఖర్చు చేశారు. నీరజ్ చోప్రా (అథ్లెటిక్స్) రూ.5.72 కోట్లు, సాత్విక్, చిరాగ్‌శెట్టి (బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్) రూ.5.62 కోట్లు, పీవీ సింధు (బ్యాడ్మింటన్) రూ.3.13 కోట్లు, మీరాబాయి చాను (వెయిట్ లిఫ్టింగ్) రూ.2.74 కోట్లు, షూటింగ్‌లో అనీష్ భన్వాలా రూ.2.41 కోట్లు, మను బాకర్ 1.68 కోట్లు, సిఫ్ట్ కౌర్ సమ్రా రూ.1.63 కోట్లు, ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ రూ.1.56 కోట్లు, ఎలవెనిల్ వలరివన్ రూ.1.32 కోట్లు, రోహన్ బోపన్న (టెన్నిస్) రూ.1.56 కోట్లు, మనికా బాత్రా (టేబుల్ టెన్నిస్) రూ.1.30 కోట్లు, శరత్ కమల్ (టేబుల్ టెన్నిస్) రూ.1.14 కోట్లు, నిఖత్ జరీన్ (బాక్సింగ్) రూ.91.71 లక్షలు, లవ్లీనా బొర్గొహైన్ (బాక్సింగ్) రూ.81.76 లక్షలు, వినేశ్ ఫొగాట్ (రెజ్లింగ్) రూ.70.45 లక్షలు ఖర్చు చేశారు.ఇక క్రీడాంశాల వారీగా చూస్తే.. ఆర్చరీ (39.18 కోట్లు), అథ్లెటిక్స్ (96.08 కోట్లు), బ్యాడ్మింటన్ (72.03 కోట్లు), బాక్సింగ్ (60.93 కోట్లు), ఈక్వెస్ట్రియన్ (రూ.95.42 లక్షలు), గోల్ఫ్ (రూ.1.74 కోట్లు), హాకీ (41.30 కోట్లు), జూడో (6.33 కోట్లు), రోయింగ్ (3.89 కోట్లు), సెయిలింగ్ (3.78 కోట్లు), షూటింగ్ (రూ.60.42 కోట్లు), స్విమ్మింగ్ (3.90 కోట్లు), టేబుల్ టెన్నిస్ (రూ.12.92 కోట్లు), టెన్నిస్ (రూ.1.67 కోట్లు), వెయిట్ లిఫ్టింగ్ (రూ.27 కోట్లు), రెజ్లింగ్ (రూ.37.80 కోట్లు) చొప్పున వెచ్చించారు.

### టీ20 ఆసియా కప్‌లో సెంచరీ చేసిన

## తొలి మహిళా బ్యాట్స్‌మెన్..



ఆసియా కప్ టి-20 టోర్నమెంట్‌లో మలేషియా మహిళల క్రికెట్ జట్టుపై శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ చమరి అటపట్టు 119 పరుగులు నాట్ అవుట్ తో అద్భుత సెంచరీ సాధించింది.దీంతో ఆమె ఆసియా కప్ టీ20లో సెంచరీ చేసిన తొలి మహిళా బ్యాట్స్‌మెన్ గా రికార్డు సృష్టించింది. ఇకపోతే ఆమెకి ఇది టీ20 అంతర్జాతీయ కెరీర్‌లో ఇది మూడో సెంచరీ. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో కెప్టెన్ చమరి 119 పరుగులు నాట్ అవుట్ తో 184/4 స్కోర్ చేసింది.మ్యాచ్ లో ఓపెనర్ విషమి గుణరత్నే (1) తొందరగానే అవుట్ అయినప్పటికీ అటపట్టు మంచి రన్ రేట్‌తో బ్యాటింగ్ ను కొనసాగించింది. పవర్ ప్లే ఓవర్లను పూర్తిగా సద్వినియోగం చేసుకొని క్రీజులో ఉండి కేవలం 35 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసింది. ఆ తర్వాత 63 బంతుల్లోనే తన ఇన్నింగ్స్‌ను సెంచరీగా మలిచింది. చివరకు 69 బంతుల్లో 119 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఈ ఇన్నింగ్స్ లో ఆమెకు 14 ఫోర్లు, 7 సిక్సర్లు కొట్టింది. ఆడపట్టు ఇప్పుడు మహిళల ఆసియా కప్ టి20లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ చేసిన వ్యక్తిగా నిలిచింది. ఈ టోర్నీలో ఆమెకు ముందు అత్యధిక స్కోర్ రికార్డు భారత క్రీడాకారిణి మిథాలీ రాజ్ (97లి %జం% మలేషియా, 2018) పేరిట ఉంది.అంతర్జాతీయ టీ20లో అటపట్టుకు ఇదే అత్యధిక స్కోరు. 136 టి20 ఇంటర్నేషనల్స్‌లో 24.44 సగటుతో, 109.74 స్ట్రైక్ రేట్‌తో 3,153 పరుగులు సాధించింది. ఇదిలా ఉంటే, ఆమె 3 సెంచరీలు చేయడంతో పాటు, 10 హాఫ్ సెంచరీలు కూడా చేసింది. శ్రీలంక తరఫున అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణి ఆమె. ప్రపంచంలో అత్యధిక పరుగులు చేసిన మహిళా బ్యాట్స్‌మెన్లలో ఆమె 7వ స్థానంలో ఉంది. అటపట్టు తన ఇన్నింగ్స్‌లో మొత్తం 7 సిక్సర్లు కొట్టింది. దీంతో ఆమె ఇప్పుడు ఆసియా కప్ టి20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. వీరి కంటే ముందు భారత్‌కు చెందిన షఫాలీ వర్మ , రిచా ఘోష్, స్మృతి మంధాన , పాకిస్థాన్‌కు చెందిన అలియా రియాజ్‌లు ఒక్కో ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు కొట్టారు. దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో 3 అంతర్జాతీయ సెంచరీలు చేసిన మూడో ఆసియా బ్యాట్స్‌మెన్‌గా అటపట్టు నిలిచింది.



## స్పిన్ అస్త్రానికి థాయ్‌లాండ్ విలవిల.. బంగ్లాదేశ్ లక్ష్యం..?

మహిళల ఆసియా కప్ రెండో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగారు. సోమవారం దంబుల్లా స్టేడియంలో థాయ్‌లాండ్ బ్యాటర్లను వణికిస్తూ వికెట్ల వేట కొనసాగించారు.లెగ్ స్పిన్నర్ రబియా ఖాన్(414) తిప్పేయడంతో థాయ్‌లాండ్ జట్టు 96 పరుగులకే పరిమితమైంది. థాయ్ బ్యాటర్లలో నథాయ బుచ్చాథామ్(40) ఒంటరి పోరాటం చేసింది. అమెకు సహకరించేవాళ్లు లేకపోవడంతో ప్రత్యర్థికి తేలికపాటి లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న థాయ్‌లాండ్‌కు ఓపెనర్లు శుభారంభమిచ్చారు. నథాయ బుచ్చాథామ్(40) బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నది. అయితే.. లెగ్ స్పిన్నర్ రబియా ఖాన్ ఎంట్రీతో సీన్ మారిపోయింది. పవర్ ప్లే తర్వాత బంతి అందుకున్న రబియా థాయ్ బ్యాటర్ల పని పట్టింది.

## రెండో టెస్ట్‌లోనూ ఇంగ్లండ్ విజయం..

వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌ను ఇంగ్లండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకుంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ 114 పరుగుల తేడాతో గెలిచిన ఇంగ్లండ్ రెండో టెస్టులోనూ ఘన విజయం సాధించింది.241 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. 385 పరుగుల కొండంత లక్ష్యం ఛేదనలో వెస్టిండీస్ పోరాట పటిమ చూపించకుండానే 143 పరుగులకే ఆలౌటయ్యి.. ప్రత్యర్థి ముందు తలవంచింది.కెప్టెన్ బ్రాత్ వైట్ (47బీ 48 బంతుల్లో, 8 ఫోర్లు), జేసన్ హోల్డర్(37బీ 42 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ (5/41) అయిదు వికెట్లతో సత్తాచాటాడు. క్రిస్ వోక్స్, అట్కిన్సన్ చెరో రెండు వికెట్లు తీశారు.తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 416 పరుగులు సాధించింది. ఒలీ పోప్ (121బీ 167 బంతుల్లో, 15 ఫోర్లు, 1 సిక్సర్) సెంచరీ బాదాడు. డకెట్ (71బీ 59 బంతుల్లో, 14 ఫోర్లు), స్టోక్స్ (69బీ 104 బంతుల్లో, 8 ఫోర్లు) రాణించారు. అల్జారీ జోసెఫ్ మూడు, సీల్స్, కెవిన్, కామెమ్ హొడ్జ్ తలో రెండు వికెట్లు తీశారు. ఇంగ్లండ్‌కు దీటుగా వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 457 పరుగుల భారీ స్కోరు సాధించింది. 41 పరుగుల ఆధిక్యం సాధించింది.హొడ్జ్ (120బీ 171 బంతుల్లో, 19 ఫోర్లు), అథంజె (82బీ 99 బంతుల్లో, 10 ఫోర్లు, 1 సిక్సర్), డసిల్వా (82బీ 122 బంతుల్లో, 10 ఫోర్లు, 3 సిక్సర్లు) సత్తాచాటారు. క్రిస్ వోక్స్ నాలుగు, అట్కిన్సన్, బషీర్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 425 పరుగులు సాధించింది. జో రూట్ (122బీ 178 బంతుల్లో, 10 ఫోర్లు), హ్యారీ బ్రూక్ (109బీ 132 బంతుల్లో, 13 ఫోర్లు) శతకాలతో కదంతొక్కారు. భారీ ఛేదనకు దిగిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో పేలవ ప్రదర్శన చేసింది. కాగా, జులై 26 నుంచి ఆఖరి టెస్టు ప్రారంభం కానుంది.

## లేడీ ఫ్యాన్‌ను గాయపర్చిన పోలార్డ్!



వెస్టిండీస్ విధ్వంసకర ఆల్‌రౌండర్ కీరన్ పోలార్డ్.. ఓ అమ్మాయిని గాయపర్చాడు. అనంతరం ఆమెకు క్షమాపణలు చెప్పి ఆటో గ్రాఫ్ చేసిన తన క్యాప్‌ను బహుమతిగా అందించాడు.అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ఈ ఘటన చోటు చేసుకోగా.. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.అసలేం జరిగిందంటే..మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో భాగంగా సోమవారం ఉదయం లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ న్యూయార్క్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ న్యూయార్క్ కెప్టెన్ కీరన్ పోలార్డ్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు.12 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 33 పరుగులతో అజేయంగా నిలిచాడు. పోలార్డ్ కొట్టిన మూడు సిక్సర్లలో ఓ సిక్సర్ మ్యాచ్ చూసేందుకు వచ్చిన ముంబై ఇండియన్స్ లేడీ ఫ్యాన్‌ను బలంగా తాకింది. లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ బౌలర్ స్పెన్సర్ జాన్సన్ వేసిన 15వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్‌లో పోలార్డ్ వరుసగా మూడు సిక్స్‌లు బాదాడు.అయితే ఓవర్ మిడ్ వికెట్ మీదుగా కొట్టిన సిక్సర్ ఆ అమ్మాయి భుజానికి తాకింది. మ్యాచ్ ముగిసిన వెంటనే పోలార్డ్ ఆ అమ్మాయి దగ్గరకు వెళ్లి క్షమాపణలు చెప్పాడు. అంతేకాకుండా ఆటోగ్రాఫ్ చేసిన తన క్యాప్‌ను గిఫ్ట్‌గా అందించాడు. పోలార్డ్ దగ్గరకు రావడంతో ఆ అమ్మాయి ఆ నొప్పినే మరిచిపోయింది. పోలార్డ్ క్షమాపణలకు పర్లేదు అంటూ చెప్పుకొచ్చింది. ఇక పోలార్డ్ సదరు మహిళా భర్తకు ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పడం వీడియోలో కనిపించింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లాస్ ఏంజెల్స్ 19.1 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌటైంది. ఆండ్రీ రస్సెల్ (21 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్‌తో 35), జేసన్ రాయ్ ( 23 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 27) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో రషీద్ ఖాన్ (3/22) మూడు వికెట్లు తీయగా.. బౌల్ట్ (2/38), కెంజిగే (2/22) చెరో రెండు వికెట్లు పడగొట్టారు.అనంతరం ముంబై ఇండియన్స్ న్యూయార్క్ 17 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్నిఅందుకుంది. నికోలస్ పూరన్ ( 28 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 35), పొలార్డ్ (12 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 33 నాటౌట్), డెవాల్డ్ బ్రెవిస్ (19 బంతుల్లో, 5 ఫోర్లతో 27) ధాటిగా ఆడారు. నైట్‌రైడర్స్ బౌలర్లలో నరైన్ రెండు వికెట్లు తీశాడు.

## ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్.. రోహిత్‌తో పాటు ఆ స్టార్ ప్లేయర్ గుడ్‌బై!

ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్ తగలనుంది. ఆ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్ వీడనున్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మెగా వేలం జరగనున్న విషయం తెలిసిందే. దాంతో అన్ని జట్లలో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది.మెగా వేలం రూల్స్ ప్రకారం నలుగురు, ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశం ఉండటంతో జట్లన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. ఐపీఎల్ మెగా వేలానికి సంబంధించి ఇప్పటికే బీసీసీఐ ప్రణాళికలు మొదలుపెట్టింది. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా వేలం నిర్వహించే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రిటెన్షన్ పాలసీని రూపొందించడంపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఫోకస్ పెట్టింది.ఇప్పటికే 10 ఫ్రాంచైజీల ఓనర్లతో చర్చలు జరిపినట్లు కూడా వార్తలు వచ్చాయి. అతి త్వరలోనే రిటెన్షన్ పాలసీని ప్రకటించనుంది. అయితే రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్.. ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ముంబై ఇండియన్స్ రిటెన్షన్‌కు రోహిత్, సూర్య ఒప్పుకోలేదని తెలుస్తోం ది.ఈ ఇద్దరిలో ఒకరు ఢిల్లీ క్యాపిటల్స్, మరొకరు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై ఇండియన్స్ ఐదు సార్లు విజేతగా నిలిచింది. అయితే రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటంతో టీమ్ భవిష్యత్తు గురించి ఆలోచించిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యాను సారథిగా ఎంపిక చేసింది. కానీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.

## టీ20 కెప్టెన్ రేసు నుంచి హార్దిక్ పాండ్యాను అందుకే తప్పించాం? చీఫ్ సెలక్టర్ షాకింగ్ కామెంట్స్..



శ్రీలంక పర్యటనకు వెళ్లే ముందు టీ20, వన్డే జట్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, టీ20లకు సూర్యకుమార్ యాదవ్, వన్డేలకు రోహిత్ శర్మను సారథిగా నియమించారు.ఈ క్రమంలో నేడు తొలి సారి మీడియా ముందుకు వచ్చిన టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక విషయాలను వెల్లడించారు. అలాగే, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వారి ప్రకారం, హార్దిక్ పాండ్యాను పట్టించుకోకుండా సూర్యకుమార్ యాదవ్‌ను టీ20 జట్టుకు కెప్టెన్‌గా చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ అతనికి శాపంగా మారిందని తెలిపారు. కాగా, శ్రీలంక పర్యటనలో భారత జట్టు మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. **హార్దిక్ పాండ్యా కార్డు ఎందుకు కట్ చేశారు?**అజిత్ అగార్కర్ మాట్లాడుతూ, 'ఫిట్‌నెస్ ఒక స్పష్టమైన సవాలు. ఎక్కువ సమయం అందుబాటులో ఉండే ఆటగాడిని మేం కోరుకుంటున్నాం. సూర్య అత్యుత్తమT20 బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. కెప్టెన్‌గా అన్ని మ్యాచ్‌లలో ఆడే అవకాశం ఉంది. అతను కెప్టెన్‌గా ఉండటానికి అర్హుడని మేం భావిస్తున్నాం" అంటూ చెప్పుకొచ్చాడు.స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గురించి అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'హార్దిక్ లాంటి ప్రతిభను పొందడం కష్టమే, ఫిట్‌నెస్ సాధించడం కూడా కష్టమే. మాకు మరికొంత సమయం ఉంది. మేం కొన్ని విషయాలను పరిశీలించవచ్చు. ఫిట్‌నెస్ ఒక స్పష్టమైన సవాలు. మేం ఎక్కువ సమయం అందుబాటులో ఉండే ఆటగాడిని కోరుకున్నాం. మేం డ్రెస్సింగ్ రూమ్ నుంచి సాధారణ అభిప్రాయాన్ని కూడా తీసుకున్నాం' అంటూ చెప్పుకొచ్చాడు.**వన్డే కెప్టెన్‌గా రోహిత్ శర్మ..**టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్నాడు. దీని తర్వాత కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆగస్టు 2, 4, 7 తేదీల్లో వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.







# ఈరోజు పొగిడిన నోళ్లే రేపు తిడతాయి.. జాన్వీ కపూర్ సంచలన వ్యాఖ్యలు వైరల్



బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ గురించి మనందరికీ తెలిసిందే. దివంగత హీరోయిన్ అతిలోకసుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తెగా సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ కపూర్ హీరోయిన్గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరచుకుంది.టాలీవుడ్ బాలీవుడ్ అని భాషతో సంబంధం లేకుండా వరుసగా అవకాశాలను అందుకుంటూ దూసుకుపోతోంది. ఇకపోతే త్వరలోనే ఈమె ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధంగా ఉన్న విషయం తెలిసిందే. ఇకపోతే జాన్వీ కపూర్ తాజాగా నటించిన చిత్రం ఉలఝ్.ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ జాన్వీ కపూర్ వరుసగా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు.ఈ ఇంటర్వ్యూలో భాగంగా తాజాగా ఆమె సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్ పై స్పందించారు. ఈ సందర్భంగా జాన్వి కపూర్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను సీరియస్గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే సోషల్ మీడియా కల్చర్ అది.నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. కాబట్టి ఆ కామెంట్స్ కు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే, అదే విషయంపై రేపు తిడతారు.ముక్కూ, మొఖం తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు. మనకు మనమే ప్రాధాన్యం ఇచ్చుకోవాలి అని చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్.ఈ సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలపై నేటిజన్స్ స్పందిస్తూ సూపర్ గా చెప్పారు మేడం అంటూ కామెంట్లు చేస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే విషయాలను పట్టించుకోకపోవడం బెటర్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా ఉలఝ్ సినిమా విషయానికి వస్తే.. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా ఈ సినిమాను తెరకెక్కించారు.జంగ్లీ పిక్చర్స్ సంస్థ ఈ మూవీని నిర్మించింది. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రల్లో నటించారు.




# లెక్కేసి మరీ కొడుతున్న చిరంజీవి.. మెగాస్టార్ ఆశలన్నీ ఆ సినిమాపైనే.!



ప్లానింగ్ అంటే విశ్వంభర.. విశ్వంభర అంటే ప్లానింగ్.. అందులో మాత్రం తగ్గేదే లే అంటున్నారు దర్శకుడు వశిష్ట. ఒక్క అనుభవమే ఉన్నా.. షూటింగ్ విషయంలో మాత్రం 10 ల అనుభవం చూపిస్తున్నారు వశిష్ట.200 కోట్ల ను ఈయన డీల్ చేస్తున్న విధానానికే అంతా ఫిదా అవుతున్నారు. అసలు విశ్వంభర అప్డేట్స్ ఏంటి..? ఇంకా షూట్ ఎంత బ్యాలెన్స్ ఉంది..? చిరంజీవి ఫోకస్ అంతా ఇప్పుడు విశ్వంభరపైనే ఉంది.ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే 70 శాతం పూర్తైంది. ఇందులో త్రిష హీరోయిన్గా నటిస్తున్నారు. స్టాలిన్ తర్వాత చిరంజీవి, త్రిష రెండోసారి జోడీ కడుతున్నారు. మధ్యలో ఆచార్య అనుకున్నా.. జస్ట్ మిస్ అయిపోయింది ఈ జోడీ.త్రిషతో పాటు మరో ఐదుగురు హీరోయిన్లు విశ్వంభరలో నటిస్తున్నారు. అంజి తర్వాత చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ ఇది. అందులోనూ నమ్రత శిరోద్కర్తో పాటు రీమా సేన్, రమ్యకృష్ణ, రాజ్యలక్ష్మి రాయ్, అల్ఫోన్సా లాంటి హీరోయిన్లు స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చారు.విశ్వంభరలోనూ ఆషికా రంగనాథ్, సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టులో షూటింగ్ పూర్తి చేసి.. చిరు పుట్టినరోజున టీజర్ ప్లాన్ చేస్తున్నారు వశిష్ట.చిరంజీవి ఇంట్రో సాంగ్, స్పెషల్ సాంగ్, క్లైమాక్స్ సీక్వెన్స్ మాత్రమే బ్యాలెన్స్ ఉన్నాయి. మరో నెల రోజుల్లో ఇవి పూర్తి కానున్నాయి. 200 కోట్లకు పైగా బడ్జెట్తో యువీ క్రియేషన్స్ ఈ ను నిర్మిస్తుంది.2025, జనవరి 10న సంక్రాంతి కానుకగా విశ్వంభర విడుదల కానుంది. ఈ కోసం బెంగళూరులో మ్యూజిక్ సిట్టింగ్స్ ఏర్పాటు చేసారు కీరవాణి.




# వీటి ఆధారంగా ‘కల్కి’ రెండు భాగాలు: ఫొటో పంచుకున్న నాగ్ అశ్విన్

ఇంటర్నెట్ డెస్క్: దర్శకుడు నాగ్ అశ్విన్ ‘కల్కి 2898 ఏడీ’ విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలను తరచూ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో సోమవారం ఆయన ఓ ఆసక్తికర ఫొటో పంచుకున్నారు. “సైంటిఫిక్, రేషనల్ మెథడ్ ఆధారంగా ‘కల్కి’ని రెండు భాగాలు చేయాలనుకున్నాం” అని రాసుకొచ్చారు. ఈ చిత్రాన్ని ముందు రెండు భాగాలుగా తీయాలని అనుకోలేదని, కొన్ని రోజుల చిత్రీకరణ తర్వాత ఆ నిర్ణయం తీసుకున్నట్లు అశ్విన్ సినిమా విడుదలకు ముందు ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ పాన్ ఇండియా మూవీ జూన్ 27న విడుదలై, ఇటీవల రూ. 1000 కోట్ల క్లబ్లో చేరిన సంగతి తెలిసిందే. ఆ రికార్డు నెలకొల్పిన ఏడో భారతీయ చిత్రమిది. విజువల్స్, కథా ప్రపంచం అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.పార్ట్- 2పై అంచనాలు పెంచేశారు. మొత్తం ఏడు కాంప్లెక్స్లు ఉండగా ‘కల్కి 1’లో ఒక్క కాంప్లెక్సే చూపించామని, మిగిలిన వాటికీ సుప్రీం యాస్కిన్ నాయకుడిగా ఉంటాడని తెలిపారు. ఆ కాంప్లెక్స్లు వేర్వేరు ప్రదేశాల్లో ఉంటాయని, అక్కడ జరిగే విషయాల గురించి యాస్కిన్.. కలికి తెలియజేస్తాడంటూ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశారు.







Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written